# కర్నూలు | నంద్యాల వార్త

19 సెప్టెంబర్, 2024 గురువారం పేజీలు 4


## నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రవీంద్రబాబు



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కమిషనర్‌గా ఎస్ రవీంద్రబాబు బుధవారం నగర పాలక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషాను కలెక్టరేట్‌లో కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఆయన కర్నూలు కమిషనర్‌గా రెండు పర్యాయాలు పనిచేసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెడతానని డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరిచేందుకు కృషిచేస్తానన్నారు. నగరంలో రెండు నదులతో పాటు కెసి కెనాల్ ఉందని వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత అవసరమో పరిసరాల పరిశుభ్రత కూడ అంతే అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రెండుసార్లు పనిచేసిన అనుభవంతో నగరాన్ని తీర్చిదిద్దుతామన్నారు.



## పిల్లల సంరక్షణపై.. ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** శిశు గృహాలలోని పిల్లల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీలోని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు నిరాశ్రయులైన పిల్లల సంరక్షణకు ఏర్పాటు చేసిన శిశు కేంద్రంలోని పిల్లలను ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణం కల్పించేలా పెంచాలన్నారు. కేంద్రంలో ఉన్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వన్ స్టాప్ సెంటర్, శిశుగృహ్ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు కల్పిస్తున్న వసతుల గురించి కార్యాలయం సూపరిన్‌డెంట్ శమంతకమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదరిశలను అడిగి తెలుసుకున్నారు. శిశుగృహంలో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అలాగే ఖాళీగా ఉన్న పోష్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



# ఆలయ భూములు.. పంపకాలకేనా..!?

- మారుతినగర్‌కు 20 ఎకరాలకు పైగా కేటాయింపు
- యన్.టి.ఆర్. జలాశయం, పాఠశాలకు భారీగా కేటాయింపు
- నేడు వికలాంగులకు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్న నాయకులు
- పట్టించుకోని దేవదాయశాఖ
- స్వామివారికి ఎంత భూమి ఉన్నది అధికారులకు తెలుసా..?



పట్టణంలోని కోటవీధిలో కొలిచేవారికి కొంగు బంగారంలా వెలసిన శ్రీ ఆంజనేయ మల్లేశ్వరస్వామికి అప్పట్లో దాతలు వందల సంఖ్యలో మాన్యాలు ఇచ్చి దూపదీప నైవేద్యాల కొరకు విరాళంగా ఇచ్చారు. దానిని కాపాడవలసిన దేవదాయశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేడు మాన్యాలు పదుల సంఖ్యలోకి చేరాయి. ప్రస్తుతం ఆర్.ఎస్.ఆర్. సెక్షన్ 43 రిజిష్టర్ ప్రకారం వివిధ సర్వే నెంబర్ల ప్రకారం 168.23 ఎకరాలు ఉన్నట్లుగా తెలిసింది. గత 25 ఏళ్ళ క్రితం బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఎమ్మేల్యేగా మారుతినగర్ ఏర్పాటు చేసేందుకు దాదాపు 25 ఎకరాలలో అన్ని వర్గాలకు గృహ నిర్మాణాలకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అయితే దేవుని మాన్యం భూమికి ఎంత పరిహారం చెల్లించారు,ఆడబ్బు ఏమైంది గృహ నిర్మాణశాఖ చెల్లించిందా లేదా చెల్లించి ఉంటే ఆ నిధులు ఏమయ్యాయో ప్రశ్నార్థకంగా మారింది. అలాగే పగిడ్యాల రోడ్డులోని సర్వే నెంబర్ 229 ఎ,12.05 ఎకరాలు, సర్వే నెంబర్ 229 బిలో 2.05 ఎకరాలు ఉండగా అప్పటి ఎమ్మేల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి వికలాంగుల అందరికి ఒకే చోట ఉండాలని పట్టాలు పంపిణీ చేశారు. అయితే వారికి ఇంత వరకు భూమి చూపలేదు అని వికలాంగులు తెలిపారు. ఈ 14.5 ఎకరాల భూమిని దేవాదాయశాఖ అధికారులు కౌలుకు ఇచ్చారా లేక బీడుగా పెట్టారా అనేది ప్రశ్నార్థకం, వికలాంగులకు ఇచ్చిన పట్టాలపై వారికి అక్కడే పట్టాలు ఇచ్చేలా చూస్తానని మాజీ ఎమ్మేల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇటీవలే పదేపదే ప్రస్తావించారు. అయితే దేవదాయశాఖ అధికారులు నిలబెట్టారా లేక మరేదైన కారణముందా తెలియాల్సి ఉంది.



**నందికొట్కూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** కర్నూలు రోడ్డులో సర్వే నెం.793 లో ఉన్న 8.76 ఎకరాల భూమిలో యన్.టి.ఆర్.జలాశయం, మరియు పాఠశాల నిర్మాణం చేపట్టగా కొంత ఆక్రమణలకు గురి అయినట్లుగా తెలిసింది. కోట్లాది రూపాయల ఆస్తులు ఉన్న వాటిని కాపాడడంలో అధికారుల నిర్లక్ష్య వైకరి స్పష్టంగా తెలుస్తున్నదని, ఒక్కొక్క దేవదాయశాఖ ఈవోకు 10 నుండి 15 దేవాలయాలకు ఇన్‌చార్జీలుగా ఇవ్వడంతో వారు దేనికి న్యాయం చేయలేక పోతున్నారు. ఏడాదికో లేక రెండేళ్ళకో ఒకసారి మాన్యం భూములు వేలం పాటలు నిర్వహిస్తుండడంతో మాన్యం భూములు ఎక్కడ ఉన్నాయో అనే విషయం కూడా ఎవరు చెప్పలేని పరిస్థితి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆలయాలకు మాన్యాలు ఉన్న పండుగలకు తప్ప ఇతర రోజులలో దూపదీప నైవేద్యాలకు అధికారులు నిధులు ఇవ్వడంలేదని నిర్వాహాకులు చర్చించుకుంటున్నారు. దేవాలయాల మాన్యం భూములతో ఆలయాలు అభివృద్ధి చేయాలే కాని ఇతర ప్రభుత్వ పథకాలకు భూములను కేటాయించడం పట్ల హిందూ పరిషత్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంభంధిత దేవదాయ ధర్మదాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శ్రీఆంజనేయ మల్లేశ్వరస్వామి మాన్యం భూములు ఉన్నాయా అన్యాక్రాంతం అయ్యాయా ఎంత ఉంది తేల్చాలని హిందూ పరిషత్ వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో శ్రీశంకరాచార్య మాన్యం (పుష్పగిరి మఠం) భూములు ఉండడం విశేషం.

### ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు
## ప్రణాళికలు రూపొందిస్తున్నాం

**- జిల్లా ఎస్పీ బిందు మాదవ్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 2 నెలల నుండి ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నామని జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అన్నారు. బుధవారం కొండారెడ్డి బురుజు దగ్గర కర్నూలు ట్రాఫిక్ మొబైల్స్ పోలీసులకు పోలీస్ సైరన్లు, రేడియం జాకెట్స్‌ను జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అందజేశారు. అనంతరం ట్రాఫిక్ మొబైల్స్ పోలీస్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర ్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ 14 ట్రాఫిక్ మొబైల్స్ పోలీస్ వాహనాలకు పోలీస్ సైరన్లు, రేడియం జాకెట్స్ అందజేశామన్నారు. ట్రాఫిక్‌లో పొగ కాలుష్యంతో విధులు నిర్వహించేవారికి గొంతు ఇన్ ఫెక్షన్లు రాకుండా ప్రతి ఒక్కరికి కెజి బెల్లం అందించామన్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో వుంచుకొని బళ్లారి చౌరస్తాలో హైదరాబాద్ వైపు వెళ్లె వాహనాలు సాఫీగా వెళ్లెందుకు స్టాపర్స్ పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మనూ ్ఱరుద్దిన్, కర్నూలు 1వ పట్టణ సిఐ రామయ్య నాయుడు, ఆదోని వన్‌టౌన్ సిఐ శ్రీరామ్ మరియు ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ అహ్మద్ హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



## విచ్చలవిడిగా బెల్టుషాప్‌లు.. నాటుసారా విక్రయాలు..!

: నల్లమలలో కుతకుత ఉడుకుతున్న నాటుసారా
: బెల్టుషాప్‌ల నియంత్రణపై నిర్లక్ష్య వైఖరి
: మద్యానికి బానిసలుగా మారి యువత జీవితం నాశనం
: ప్రతి గ్రామంలో ఒకటి నుంచి ఐదు బెల్టుషాపులు
: నాటుసారా దుఖాణాలపై నిఘా ఉంచని సంబందితశాఖ

మద్యపానం నిషేదం అంటూ ముందుకు వెళ్తున్న ఆశాఖలో కనుచూపు మేర నియంత్రించలేక పోయిందని చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విచ్చలవిడిగా బెల్టుషాపులు, నాటుసారా విక్రయ కేంద్రాలు ఉపందుకున్నాయని చెప్పవచ్చు. ముఖ్యంగా నల్లమల అటవీ ప్రాంతంలో నాటుసారా తయారి కేంద్రాలను నిలయంగా చేసుకోని విక్రయాలు జరుపుతూ జేబులు నింపుకుంటున్న అక్రమార్కులపై సంబందించిన శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంది...

**ఆత్మకూరు, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో ఒకటి నుంచి ఐదు బెల్టుషాపులు ఏర్పాటు అయ్యాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాపులో దొరికే మద్యం, నాటుసా రాకు అలవాటు పడ్డా కొందరు యువకులు తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని కురుకుంద, కృష్ణాపురం, వెంకటాపురం, కరివేన, నల్లకాల్వ, వడ్లరామాపురం, శ్రీపతిరావుపేట, అమలాపురం పలు గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాపులు, నాటుసారా విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.



ఈ అక్రమ వ్యాపారాలను అడ్డుకట్టే వేయాల్సిన బాధ్యత ఎంతైన అధికార యంత్రాంగంపై ఉంది. నామమాత్రపు దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్న సంబందితశాఖ అధికారులు అక్రమ నాటుసారా, బెల్టుషాపుల వ్యాపారులపై ప్రత్యేక చొరవ తీసుకోని గ్రామీణ ప్రాంతాలలో యువత మద్యానికి బానిసలు కాకుండా మద్యాపాన నిషేద రహితను కొనసాగించే విదంగా అధికార యంత్రాంగం ముందుకు వెళ్తుందో నామ మాత్రపు దాడులు చేసి ఈ చేతులు దులపుకుంటుందో అనే విషయాని వేచి చూద్దాం. ఈ విషయంపై ఆత్మకూరు ఎక్సైంజ్ సిఐ మారుతిరావును ప్రభాతవార్త వివరణ కోరగా... నాటుసారా, బెల్టుషాప్‌లపై సమాచారం ఉన్న ప్రతి చోట దాడులు కొనసాగించి నాటుసారా వ్యాపారంను, బెల్టుషాప్‌లపై కేసులు నమోదు చేస్తున్నామని ఆత్మకూరు ఎక్సైంజ్ సిఐ మారుతి రావు ప్రభాతవార్తతో చరవాణి ద్వారా మాట్లాడారు.. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా విక్రయాలు, బెల్టుషాప్‌లు నిర్వహించే వారి వివరాలను ఎక్సైంజ్‌శాఖ అధికారులకు తెలియజేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# వివాహిత మహిళను ఫోన్‌లో వేదించడంతో.. అన్నతమ్ముడు కలసి హత్య..!

: మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన డిఎస్పీ రామాంజి నాయక్
: గత నెలలో కరివేన గ్రామానికి చెందిన బోయ మధు సురేష్ హత్యపై కేసును చేదించిన పోలీసులు
: భార్యను ప్రతిసారి ఫోన్‌లో వేదించడంతోనే హత్య చేసిన్నట్లు నిర్ధారణ
: ఆత్మకూరు రూరల్ సిఐ పాములపాడు ఎస్‌ఐలను అభినందించిన డిఎస్పీ

**ఆత్మకూరు, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** గత నెలలో పాములపాడు మండలం బానుముక్కల సమీపంలోని ఈదులవాగులో ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన బోయ నరసింహుడు ఇచ్చిన ఫిర్యాద మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ విచారణలో కరివేన గ్రామానికి చెందిన అన్నదమ్ములు కలసి వివాహిత మహిళను సెల్‌పోన్ ద్వారా వేదించడంతో హత్య చేసిన్నట్లు పోలీసుల ముందు హాజరు కావడంతో బుదవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆద్వర్యంలో బోయ మదు సురేష్ అనే వ్యక్తిని హత్య చేసిన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడి కావడంతో వెంటనే కరివేన గ్రామానికి చెందిన బరిగల సంసోన్ అతని సోదరుడు బరిగల రాజేష్‌ను అరెస్టు చేయడం జరిగిందని మీడియా ముందు తెలిపిన వివరాలు... 7వ నెల 31వతేది రాత్రి సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయి తిరిగి రాలేదని అతనికి మూర్చవ్యాది వచ్చి ఎక్కడైన పడిపోయాడెమో అని చుట్టుపక్కన అంతా వెతికిన దొరకలేదని తండ్రి వివరించిన్నట్లు తెలిపారు. గత నెల 4వతేదిన పాములపాడు మండల పరిధిలోని ఈదులవాగులో బోయ మధుసురేష్ అనే వ్యక్తికి కుడిచేతికి అమ్మ అనే అక్షరాలతో పచ్చబొట్టు ఉండి అదే చేతికి మనికట్టు కడియం ఉండడంతో తండ్రి నరసింహా కొడుకు శవంను గుర్తు పట్టి అనుమానస్పదంగా ఉండడంతో పాములపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన్నట్లు వివరించారు. వెంటనే ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పేక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్‌ఐ సురేష్ బాబు ఇద్దరు కలసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. పోలీసుల విచారణలో కరివేన గ్రామానికిచెందిన బరిగల సంసోన్ అతని సోదరుడు రాజేష్ ఇద్దరు కలసి సంసోన్ బార్యను తరుచుగా పోన్‌లో ఆమెకు ఇష్టం లేకపోయిన వేదిస్తున్నట్లు బార్య తెలపడంతో బోయ మధు సురేష్‌ను దగ్గరకు వెళ్లి మరోసారి నా బార్యకు పోన్ చేయవద్దని చెప్పిన అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో అన్నదమ్ములు కలసి తన పొలంలో ఇరువురు మోటర్ సైకిల్ తీసుకోని వెళ్లి మదుతో గొడవ పడి బండరాయితో హత్య చేసి ఆ పొలం నుంచి సుమారు 1.5కి.మీటర్ల దూరంలో పాములపాడు మండలపరిధిలోని బానుముక్కల గ్రామ చివరులో ఈదుల వాగులో హత్య చేసిన మృతదేహంను గుర్తించామన్నారు. ఇద్దరు అన్నదమ్ములు నా బార్యను వేదించడంతోనే బోయ మదుసురేష్‌ను హత్య చేశామని పోలీసుల ముందు నిర్ధారించడంతో అన్న దమ్ముల ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన్నట్లు డిఎస్పీ రామాంజినాయక్ మీడియాకు తెలియజేశారు.



**రూరల్ సిఐ సురష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు సురేష్‌బాబును అభినందించిన డిఎస్పీ...** శాంతి భద్రతలపై ఎక్కడే కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబందించిన కేసు విషయాలలో ముద్దాయిలను సేదించడంలో విధి నిర్వహణలో ముందుకు వెళ్తూ అటూ బాధితులకు న్యాయం చేసే విదంగా ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డిని పాములపాడు ఎస్‌ఐ సురేష్‌బాబును ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ బుదవారం మీడియా ముందు అభినందించారు.

## ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్‌గా వీరభద్రగౌడ్

**- తెదేపా శ్రేణుల సంబరాలు**

**హోళగుంద, సెప్టెంబరు 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన హోళగుందలో ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్ ్జగా వీరభద్రగౌడ్‌ను ఖరారు చేయడంతో హోళగుంద మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు బస్టాండ్,బుడగ జంగాల కాలనీ నందు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తమ అభిమాన నాయకుడు వీరభద్రగౌడ్‌ను ఇంచార్ ్జగా ప్రకటించడం పట్ల చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు రాజాపంపన్నగౌడ్,ఎర్రిస్వామిలు మాట్లాడుతూ నిజాయితీ,నిబద్ధత కలిగిన నాయకుడు వీరభద్రగౌడ్‌ను ఆలూరు తెదేపా ఇంచార్ ్జగా నియమించడం హర్షణీయమన్నారు. ఆలూరు అభివృద్ధి కోసం వీరభద్రగౌడ్ అహర్నిషలు పరిశ్రమిస్తున్నారని ఆలూరు అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అబ్దుల్ సుభాన్, మురళీ, కాడప్ప, వీరన్నగౌడ్, పంపాపతి, దిడ్డి వెంకటేష్, దుర్గయ్య, తిమ్మారెడ్డి, అబ్దుల్ రహిమాన్, మోయిన్, తిప్పన్న, రామాంజి, మారన్న, రంగన్న, కట్టె మారెప్ప, రామయ్య, గోవిందు, సుభాన్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం..?

- డబ్బులు ఇస్తే తప్ప పని సాగదా..
- ఎందుకు కన్జ్యూమర్ అంటే ఇంత చిన్నచూపు..

ఇప్పుడున్న సమాజంలో డబ్బుకున్న విలువ ఏ దానికి లేదు అన్న మాట అతిశయోక్తి కాదు. ఇందుకు నిదర్శనం ఉన్నవాడిని ఒకలా..లేని వాడిని ఒకలా..చూస్తున్న ఈ సమాజమే సాక్ష్యం. కొంతమంది మనిషికి మనసుకి విలువ ఇస్తే మరికొందరు డబ్బుకు తప్ప వేరే దానికి విలువ ఇవ్వము అన్నరీతిలో ఈ సమాజంలో మెలుగుతున్నారు. ఈ రెండు కోణాల్ని విద్యుత్ శాఖలో కొంతమంది పాటిస్తున్నట్లు తెలుస్తుంది. సమాజమే దేవాలయం కన్జ్యూమర్లే మన దేవుళ్లు అన్నరీతిలో పనిచేసే అధికారులు విద్యుత్ శాఖలో చాలామంది వున్నారు. అయితే తులసి వనంలో గంజాయి మొక్కలా కొంతమంది అధికారులు అవినీతికి అలవాటు పడి కన్జ్యూమర్లు అంటే కనీస గౌరవం లేకుండ వారిని నిర్లక్ష్యం చేస్తూ పనిచేస్తున్న కొంతమంది అధికారులు కూడా విద్యుత్ శాఖలో ఉండడం చాలా బాధాకరమని చాలామంది కన్జ్యూమర్లు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు

**ఆదోని అర్బన్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త** . కేటగిరి-2లో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫారం కావాలని ఆన్‌లైన్‌లో అప్లై చేసి విద్యుత్ అధికారి ఏఈకి అప్లికేషన్ డాక్యుమెంట్లు అందచేసి సార్ వాటికి ఎస్టిమేట్ వేసి ఇవ్వాలని ఎస్టిమెంట్ వేసి ఇస్తే దానికి తగ్గట్లుగా అమౌంట్ కడతామని రిక్వెస్ట్ చేసి వచ్చి తర్వాత అడిగినప్పుడల్లా అప్పుడు చేస్తా..ఇప్పుడు చేస్తానంటూ..కాలం గడుపుతూ దాదాపుగా నెల కావస్తున్నా పట్టించుకోకుండా 20రోజులు గడిచిన తర్వాత మీరు ఇచ్చిన అప్లికేషన్ ఎక్కడికో వెళ్లిపోయిందని మరల అప్లై చేసి అప్లికేషన్ తెచ్చి ఇస్తే చూద్దాంలే అన్నరీతిలో ఎంతో నిర్లక్ష్యంతో ఆ అధికారి సమాధాన మివ్వడంతో విసుగు చెందిన ఆ కన్జ్యూమర్ ఏమిటిది అని బయట కొంతమందిని విచారించగా కాసులు ఇస్తే తప్ప పని జరగదని నెల కాదు రెండు నెలలు తిరిగినా నీ పని కాదని ఏదో ఒకటి మాట్లాడితే తప్ప పని ముందుకు వెళ్లదని చెప్పడంతో అది విన్న ఆ కన్జ్యూమర్ కంగుతిన్నట్లు తెలుస్తుంది. ఇలా కన్జ్యూమర్లు పెట్టిన రిక్వెస్ట్‌కు పని చేయకుండ పరోక్షంగా విద్యుత్ శాఖకు మచ్చ తెచ్చే ఇలాంటి అవినీతి అధికారులను పై అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటే తప్ప ప్రజలకు విద్యుత్ శాఖపై ఉన్న గౌరవాన్ని కాపాడలేరని ప్రజలు పెద్దఎత్తున చర్చించుకుంటున్నారు.

## మాండ్ర సమక్షంలో వేంపెంట సర్పంచ్ తెదేపాలో చేరిక

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** పాములపాడు మండలం వేంపెంట గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో బుధవారం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో తెదేపా నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, అదిరెడ్డి, మోహన్‌గౌడ్, బాలస్వామిల అధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మతో పాటు వైసీపీ, కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, గంట రమేష్‌లతో పాటు సుమారు 50 కుటుంబాల వారు మాండ్ర సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం....

**- డీఎం మహమ్మద్‌రఫిక్**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** స్వచ్ఛతాహీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆదోని ఆర్టీసీ బస్టాండులో డిపో మేనేజర్ మహమ్మద్‌రఫీ ఉద్యోగులతో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. చీపుర పట్టి పరిసరాల్లో ఏర్పడిన దుమ్మూ, చెత్తను ఊడ్చి పారేశారు. స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత కోసం కట్టుబడి ఉంటామని, అందుకోసం సమయాన్ని కేటాయిస్తామన్నారు. సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు చొప్పున పరిశుభ్రత కోసం స్వచ్ఛందంగా పాటు పడతామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయమని, ఇతరులతో వేయించమని, పరిశుభ్రత అన్నది దైవంతో సమానమని ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతుగా ప్రతిఒక్కరూ కృషి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇద్దరు యూట్యూబర్‌లపై కేసు నమోదు

**ఆదోనిటౌన్, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** పట్టణంలోని ప్రభుత్వ జనంలల్ ఆస్పత్రిలో వైద్యులకు, వైద్య సిబ్బంది విధులకు ఆటంకి కలిగించారని, అనుమతి లేకుండా ఆస్పత్రిలోకి రావడంపై ఇద్దరు యూట్యూబర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆదోని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ బుధవారం విలేకరులకు తెలిపారు. యూట్యూబర్‌లు గౌస్, కాజాలపై విధులకు ఆటంకం,బెదిరింపు, అనుమతి లేకుండా ఆస్పత్రిలోకి రావడంపై సూపరింటెండెంట్ శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అంతేగాకుండా స్టోర్ రూమ్‌లో అనుమతి లేకుండా వెళ్లి వీడియోలు తీయడం, వైద్యులు చికిత్సలు చేస్తున్నప్పుడు అనుమతి లేకుండా వచ్చి వీడియోలు తీయడం, వైద్య సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తున్నారని సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారన్నారు. సూపరింటెండెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

**ఆదోనిలీగల్, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** పర్యావరణ పరిరక్షణకై ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ బి.శివరామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరనలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వారి సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ మొక్కలు పెరిగి పెద్దవైతే సకాలంలో వర్షాలు కురుస్తాయని, పాడి పంటలు బాగా పండుతాయని, మంచి వాతావరణం అలవడుతుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మొక్కలు నాటాలని, నలుగురికి మొక్కలు నాటాలని సూచించాలని చెప్పారు. ప్రిన్సిపాల్ మురళీమోహన , ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జొనాథన్‌విక్లీఫ్, వెంకటరామిరెడ్డి, ఉమాదేవి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## చిప్పగిరిలో 38ఆర్డీటి గృహాలు ప్రారంభం..

**:- రూ.1కోటి21లక్షల60వేలు సహకారం :- ఆర్డీటి హౌసింగ్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి**




**చిప్పగిరి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన చిప్పగిరి ఎస్‌సి కాలనీలో 38ఆర్డీటి నూతన గృహాలను ఆర్డీటి హౌసింగ్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి,ఆర్డీటి స్పానింగ్ మిత్ర బృందం 17మందితో కలిసి ఆర్డీటి గృహాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలూరు తాలుక ఏరియా కోఆర్డినేటర్ హనుమంతప్ప,కోఆర్డినేటర్ తిప్పేస్వామిల ఆద్వర్యంలో రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఆర్డీటి సంస్థ ప్రతినిధులు స్పాన్సర్స్ కాలనీవాసులతో ఆర్డీటి కమ్యూనిటీ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసి ఆర్డీటి సంస్థ అంటే గుర్తొచ్చేది విల్సెంట్ ఫెర్రర్ అన్నారు. ప్రతి గృహంలో విల్సెంట్ ఫెర్రర్ చిత్రపటాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. భారతదేశంలో విల్సెంట్ ఫెర్రర్ చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆర్‌డిటి సంస్థ అంటేనే నిరుపేదలు అందరికి గుర్తొస్తారన్నారు. నిరుపేదలను ఆదుకునేది ఆర్‌డిటి సంస్థనే అన్నారు. మాతృతల్లి లాంటి సంస్థ అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆర్డీటి ప్రతినిధులను కాలనీవాసులు కరెంటు గోవిందు,నారాయణ స్వామి,మల్లయ్య,మల్లికార్జున తదితరులు డప్పులు,వాయిద్యాలతో స్వాగతం పలికి శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ ఆర్‌డిటి గృహాల ప్రారంభోత్సవంతో చిప్పగిరి ఎస్‌సి కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. కాలనీవాసులు,పిల్లలు,విద్యార్థులు,పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పోస్టల్ ఉద్యోగుల గేట్ మీటింగ్ విజయవంతం

**నంద్యాల,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ పోష్టుమ్యాన్,ఎం.టి.ఎస్.మరియు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బుధవారం నంద్యాల డివిజనల్ సూపరిన్‌డెంట్ కార్యాలయం వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్ విజయవంతం అయిందని యూనియన్ నాయకులు తెలిపారు. టార్గెట్ల ఒత్తిడిని ఆపాలని ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అలాగే వచ్చేనెల 9వ తేదీన డివిజన్ ఆఫీసు వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజుకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ జమాల్‌బాషా,రాష్ట్ర సర్కిల్ సెక్రటరీ వైమరెడ్డి శశికుమార్, షహీన్నా, రవూఫ్, జయన్న, రామలింగారెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## చెంచులకు టార్పాన్లు పంపిణి



**పాములపాడు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** మండలంలోని వేంపెంట చెంచుగూడెం నందు బుధవారం శ్రీశైలం ఐటిడిఏ పీఓ సురేష్‌బాబు చెంచు గిరిజనులకు టార్పాన్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఐటిడిఏ పిఓ సురేష్‌బాబు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గూడెంలోకి వరదనీరు వచ్చిచేరిందని పేర్కొన్నారు. గూడెంలో 36 కుటుంబాలకు టార్పాన్లు అందజేసినట్లు వివరించారు. అర్హులైన చెంచులకు రాయితీ పథకాలు అందజేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గూడెంలో శిథిలావస్థకు చేరిన గృహనిర్మాణ స్థానంలో నూతన గృహాలు నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ ఏఈఓ అబ్దుల్ రవూఫ్, ఏపీఓ అబ్దుల్, టిడిపి నాయకులు కాంతారెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రూ.2.50 లక్షల విలువచేసే 5 ఎక్స్‌రే డిజిటల్ క్యాసెట్ల విరాళం



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** కర్నూలు వైద్యకళాశాల రేడియాలజీ పూర్వ విద్యార్థులు ఫ్యూజి కంపెనికి చెందిన రూ.2.50 లక్షల విలువచేసే 5 ఎక్స్‌రే డిజిటల్ క్యాసెట్లు డోనేషన్ చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేడియాజీ విభాగంలో క్యాసెట్ల కొరత ఉందన్న విషయం తెలుసుకున్న సూపరింటెండెంట్ రేడియాలజి పూర్వపు విద్యార్థులతో మాట్లాడి వారి సహకారంతో ఎక్సేరే డిజిటల్ క్యాసెట్లను డోనేషన్ రూపంలో ఆసుపత్రిలోని రేడియాలజీ విభాగానికి అందజేసినట్లు తెలిపారు. ఆసుపత్రి రేడియాలజి విభాగంలో ఎక్సేరే క్యాసెట్ల కొరతను అధిగమించి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల సౌకర్యార్థం వాటిని ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి విరాళం ఇచ్చిన రేడియాలజీ పూర్వపు పీజీ విద్యార్థులు మరియు రేడియాలజీ పూర్వపు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రేడియాజీ విభాగపు వైద్యులు హెచ్‌ఓడి డా.పద్మలత, ప్రొఫెసర్ డా.రాధారాణి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.హరినాథ్, కర్నూలు వైద్యకళాశాల రేడియాలజీ పూర్వపు వైద్యులు డా.జోజిరెడ్డి, డా.సురేష్, డా.విజయ్‌కుమార్, డా.రవికుమార్ సుమన్, డా.మహేష్ యాదవ్, డా.ఆశోక్, డా.రవితేజ, డా.హనీఫ్,ఆసుపత్రి ఏఆర్ఎంఓ డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, చీఫ్ రేడియో గ్రాఫర్ రామ్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ వెలుగోడు మండలస్థాయి క్రీడా పోటీలు

**వెలుగోడు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

వెలుగోడు మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేల్పనూరు ప్రధానోపాధ్యాయులు జి రామలింగారెడ్డి, సీనియర్ పిడి ఉపాధ్యాయులు కె ఓబులేసు, సురేష్ నాయుడు, రాంబాబు, క్రీడాపోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేల్పనూరు క్రీడా మైదానంలో 20వ తేది ఉదయం 9 గంటలకు పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాట్మింటన్, యోగా మరియు అథ్లెటిక్స్‌ల్లో అండర్14- అండర్-17 విభాగంలో ఎంపిక ఉంటుందని తెలిపారు. అసక్తిగల క్రీడాకారులు తమ దరఖాస్తులు పూర్తిచేసి ప్రధాన ఉపాధ్యాయుల సంతకంతో హాజరుకావలెను.

## నకిలీ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలపై జాగ్రత్త

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని పాఠశాలల్లో నకిలీ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు అనధికారికంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అర్గనైజేషన్ తప్పుడు వాగ్దానాలతో ప్రజలు మోసం చేస్తు పాఠశాలల్లో కార్యకలాపాలను నిర్వహించే ప్రయత్నాలు చేస్తున్నారని ఈనేపథ్యంలో తెలియజేయడమేమనగా ప్రపంచ స్కౌట్స్ ఉద్యమం వరల్డ్ మరియు అసోసియేషన్ అఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్స్ స్కౌట్స్ (డబ్ల్యుఏజిజిఎస్) అనుబంధ సంస్థగా ఉన్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మాత్రమే అనుమతించబడిన సంస్థ మరే ఇతర సంస్థలకు అనుమతి లేదని ప్రభుత్వ అనుమతి లేకుండా సదరు అనుమతి లేని సంస్థలు ఏదైనా కార్యకలాపాలు చేపట్టినట్లయితే వాటిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైంది. పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు నకిలీ సంస్థల వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కలిగి ఇటువంటి మోసాలకు గురికాకూడదని జిల్లా విద్యాశాఖాధికారులు తెలియజేశారు.

## ఘనంగా కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు సిబి ఆదిత్యారెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్ ముఖ్యులుగా హాజరయి ఈసందర్బంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి అందరికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డి నాగరాజుయాదవ్, సుధాకర్‌రెడ్డి, అకేపోగు వెంకటస్వామి, ధరూర్ జేమ్స్, సత్రం రామకృష్ణుడు, రెడ్డిపోగు బజారప్ప, షేక్షావలి, విజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22న జరిగే ఏపీటీఎఫ్ మహాసభను విజయవంతం చేయండి

**గడివేముల, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** ఈనెల 22వ తేదీన నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో జరిగే ఏపీటీఎఫ్ 80 వసంతాల వేడుకలు, జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి, జిల్లా మహిళా కార్యదర్శి యు.కవిత ఉపాధ్యాయులను కోరారు. ఈ మేరకు బుధవారం గడిగరేవులలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 16 ఏప్రిల్ 1944లో తూర్పు గోదావరి జిల్లా తాపేశ్వరంలో ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఎన్నో అవాంతరాలను, నిర్బంధాలను ఎదుర్కొంటూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఈ మహాసభలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, మేధావులు హాజరవుతున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై, సమకాలీన అంశాలపై, సమాజంలో పెచ్చు మీరుతున్న హింసపై చర్చించడం జరుగుతుందన్నారు. కావునా ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జరుపుకుంటున్న ఓక్ జూబ్లీ వేడుకలకు మరియు నంద్యాల జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో గడివేములమండలాధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్.బాలస్వామి, సీనియర్ నాయకులు ఎస్.శ్రీనివాసులు, పి.మల్లికార్జునయ్య, జి.శ్రీరాములు, సి.మారెన్న, లలితమ్మ, కోమలమ్మ, హరిత తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించడం అందరి భాధ్యత

**కోడుమూరు,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో పరిశుభ్రతను పాటించడం అందరి భాధ్యతని సర్పంచ్ బొమ్మసాని భాగ్యరత్న పిలుపునిచ్చారు. పట్టణంలో నిరంతరం కొనసాగుతున్న స్వేచ్ఛతాహి సేవా కార్యక్రమాలల్లో భాగంగా బుధవారం పలు చోట్ల జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు నాయుడు హజరయ్యారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని భాగస్వాములను చేసి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని డిపివో సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన భాద్యత అందరిపై ఉందని సర్పంచ్ భాగ్యరత్న కోరారు. ఈ కార్యక్రమంలో,ఎంపిడివో చంద్రశేఖర్,ఈవోఆర్డీ మంజులవాణి, పంచాయితీ కార్యదర్శి అజయ్ భాస్కర్,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,పంచాయితీ సిబ్బంది సురేషకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిగ్రస్థులకు చెప్పులు పంపిణి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

కర్నూలు నగరం ఆదర్శ లేప్రోసి కాలని నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో కుష్టువ్యాధిగ్రస్థులకు ఎం సి ఆర్ (మైక్రో సెల్యూలర్ రబ్బర్) చెప్పులను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టువ్యాధిగ్రస్థులకు సాధారణంగా స్పర్శ లేకపోవడం వల్ల వేడితగిలినా, ముల్లులు మొదలైనవి గుచ్చుకుని పాదాలు గాయాలు అయ్యే అవకాశం ఉందని అందువల్ల పాదాలకు రక్షణగా ఎంసిఆర్ (మైక్రో సెల్యూలర్ రబ్బర్) చెప్పులను ఉచితంగా పంపిణి చేసి వాటిని క్రమం తప్పకుండా వాడే విధంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిహెచ్ వార్డు వైదా ్యధికారి డా శ్రీదేవి, యుపిహెచ్‌సి వీకర్‌సెక్షన్ కాలనీ వైద్యాధికారి డా.శ్రీరాములు, ఫిజియోథెరపిస్టు రెడ్డిబాబు, డిపిఎంఓలు నారాయణరావు, సుబ్రమణ్యం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు వ్యవసాయ్య మార్కెట్ కార్యదర్శిగా ఆర్ జయలక్ష్మి



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్ సెలెక్షన్ గ్రేడ్ కార్యదర్శిగా ఆర్ జయలక్ష్మిని బదిలీచేస్తు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం జయలక్ష్మీ అనంతపురం మార్కెట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. త్వరలో కర్నూలు వ్యవసాయ మార్కెట్ సెలెక్షన్ గ్రేడ్ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోనున్నారు. ప్రస్తుత కార్యదర్శి గోవిందును అనంతపురం బదిలీ చేశారు.

## 20న మండలస్థాయి ఆటల పోటీలు

**అవుకు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 20వ తేదిన మండలస్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీధర్‌రావు తెలిపారు. ఈమండలస్థాయి పోటీలను స్కూల్ గేమ్స్ అఫ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలస్థాయిలో ఎంపికయిన క్రీడాకారులను నియోజకవర్గస్థాయికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈపోటీలను ఎంఈఓ శ్రీధర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, యోగా సంబంధిత క్రీడల్లో ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు.

## పంటకోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం

**నంద్యాల టెక్కె, 18 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులకు పంటకోత ప్రయోగాలపై బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలు చేసేటప్పుడు నియమ నిబంధనలు పాటించి పూర్తి చేసి దరఖాస్తులో పొందుపర్చాలని తెలిపారు. పీఎంఎఫ్‌బీవై కింద ఖరీఫ్‌లో వరి మరియు రబీలో శనగ పంటలపై పంటకోత ప్రయోగాలు చేయాలని, అలాగే మొక్కజొన్న, మినుము, కంది, పత్తి, ఆముదము, నువ్వులు తదితర పంటలకు సూచించిన మేరకు ప్రయోగాలు చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలు చేసేటప్పుడు ప్లాట్‌లను సరిగా ఎంచుకోవాలని పంట కోత జరగడానికి ముందే సూపర్ విజన్ అధికారికి ఖచ్చితంగా తెలపాలన్నారు. అలాగే పంటకోత ప్రయోగం వివరాలను, రాష్ట్ర, కేంద్ర దరఖాస్తుల్లో పొందుపర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ఏఈఓ,వీఏఏ,వీహెచ్ఏ, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

## పంట నమోదు ఈకైవైసీ త్వరగా పూర్తిచేయాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

పంట చేసుకున్న ప్రతి రైతుకు ఈకేవైసీ త్వరగా పూర్తిచేయాలని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ఆంజనేయ రైతు సేవా కేంద్ర సిబ్బందిని అదేశించారు. ఆయన బుధవారం మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో మండలంలోని కొక్కెరంచ గ్రామంలో రైతుసేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమం ఈకేవైసీ ఈనెల 23 లోపు రైతుల బయోమెట్రిక్ ద్వారా అందుబాటులో లేని రైతులకు ఓటిపి ద్వారా కానీ ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ఈకైవైసీ ద్వారానే ప్రభుత్వం ద్వారా లభించే పథకాలు, పంట నష్టపరిహారం, పంట భీమా పథకాలు వర్తిస్తాయని తెలిపారు. అధికవర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతుల జాబితా సామాజిక తనిఖీ కొరకు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ఆశోక్, రైతులు పాల్గొన్నారు.



## వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలు ఎమ్మెల్యేకు అందజేత



**ఆదోని,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**

విశ్వనారాయణ జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలను ఎమ్మెల్యే పార్థసారథికి అందచేశారు. విరాళాలు మొత్తం రూ.21,500లు చెక్కురూపంలో విశ్వనారాయణ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున బుధవారం ఎమ్మెల్యే పార్థసారథికి అందచేశారు. విరాళాల సేకరణ పట్ల విద్యార్థులు,అధ్యాపకులు,ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు.

## తెదేపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

**-జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు**

**--బాధిత రైతు కుటుంబాలకు రూ.14లక్షలు చెక్కులు పంపిణీ...**



**వెల్దుర్తి, సెప్టెంబర్18,ప్రభాతవార్త**

తెదేపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు.మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రెండు రైతు కుటుంబాలకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాలతో బాధిత కుటుంబసభ్యులకు మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష అధ్యక్షతన గ్రామ రైతుసేవా కేంద్రంలో బుధవారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లాతెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు,గ్రామనాయకులు మురసాని నాగేశ్వరరెడ్డి,ఎస్.బోయినపల్లి గ్రామనాయకులు యన్.కాంతారెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, తెదేపా నాయకులతో కలిసి బాధిత రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7లక్షల రుపాయల చొప్పున రూ14లక్షల చెకు ్కలను అందించారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు, నాగేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం చేస్తున్న ఈ సహాయంలో పిల్లలను బాగా చదివించుకోవాలని ఏదైనా కష్టం వస్తే తమకు తెలపాలని భరోసా ఇచ్చారు.తమకు ఈ సహాయం అందేందుకు కృషి చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు,నాయకులు నాగేశ్వరరెడ్డికి బాధిత రైతు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వెంకటేశ్వరమ్మ,జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,ఎస్.బోయినపల్లి గ్రామపెద్దలు యన్.కాంతారెడ్డి,పుల్లగుమ్మి నాయకులుమురసాని నాగేశ్వరరెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,రామక్రిష్ణఆచారి,నర్సాపురం రాజేశ్వరరెడ్డి,రత్నాపల్లి క్రిష్ణారెడ్డి, వీరభద్రుడు, ఆనంద్,రాఘవేంద్రగౌడ్,మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష,పంచాయతీ కార్యదర్శి రహంతుల్లా,విఆర్వో యల్లక్రిష్ణ,ఆర్‌ఎస్‌కె ఇంచార్జ్ నవ్యజ్యోతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై శివసేన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించిన అమ్మానుల్లా

**హొళగుంద,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు,ప్రస్తుత పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై శివసేన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపితో జతకట్టే ఏ పార్టీల నాయకులైనా దేశాభివృద్ధిని,ప్రజాసంక్షేమాన్ని కోరుకోవాలన్నారు. అందరిని కలుపుకుపోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశ ప్రజలకు అవసరమైన అభివృద్ధి,సోదర తత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తూ విద్వేషాన్ని రగిలించే చర్యలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ సంపన్నమైన భారత భవిష్యత్తును కోరుకునే రాహుల్‌గాంధీపై శివసేన ఎమ్మెల్యే సంజయ్ రంభవి గైక్వాడ్ అడ్డగోలుగా మాట్లాడితే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోడలు విశాలక్ష్మమ్మకు ఘన నివాళి

**తుగ్గలి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**

పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎర్రగుడి ఈశ్వర్‌రెడ్డి కోడలు విశాలక్ష్మమ్మ మృతిచెందడం చాలా భాదాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్యలు అన్నారు. బుధవారం ఎర్రగుడి గ్రామంలో విశాలక్ష్మమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి,రామచంద్రయ్యలు మాట్లాడుతూ విశాలక్ష్మమ్మ మరణం బాధాకరమని ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలన్నారు. ఆ కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామన్నారు. జిల్లా కార్యదర్శి గౌస్,గిడ్డయ్య,జిల్లా నాయకులు రాధాకృష్ణ,రామకృష్ణ,వీరశేఖర్,నరసింహ,రాజాసాహెబ్,రంగారెడ్డి,శ్రీరాములు,కొండారెడ్డిలు అంత్య క్రియల్లో పాల్గొన్నారు.

## నేడు అన్నాక్యాంటీన్లు ప్రారంభోత్సవం

**ఆదోని,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**

పట్టణంలోని ఉన్న అన్నా క్యాంటీన్లను నేడు ప్రారంభించనున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ అనుపమ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పార్థసారథి,మున్సిపల్ చైర్ పర్సన్‌ల చేతుల మీదుగా నేడు సాయంత్రం 6గంటలకు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. నిర్మల్ టాకీస్ ఎదురుగా,శ్రీనివాస భవన్ ఎదురుగా,పాత పోస్టాఫీసు ఎదురుగా నేటి నుండి అన్నా క్యాంటీన్లు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు.

## గంజాయి పట్టివేత

**పత్తికొండ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త :** పట్టణ సమీపంలో ఉన్న గుత్తి రోడ్డు కేజీ ఫంక్షన్‌హాల్ దగ్గర పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. నలుగురు వ్యక్తుల వద్ద నుండి గంజాయి ఉన్న డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి,విఆర్ఓ నవీన్ పటేల్,రవికుమార్‌లు పంచానామ చేశారు.

## మద్యం ధ్వంసం..

**హొళగుంద,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పత్తికొండ ఎస్‌డిపిఓ వెంకటరామయ్య ఆద్వర్యంలో హొళగుంద పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన 15కేసులలోని 7305కర్ణాటక మద్యం 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను మరియు 1కేసులోని సుమారు 5లీటర్ల నాటుసారా మొత్తం 3లక్షలు విలువ చేసే ప్రాపర్టిని పత్తికొండ గ్రామ శివారులో నిర్వీర్యం(ధ్వంసం) చేసినట్లు ఎస్ఐ బాల నరసింహులు బుధవారం విలేకర్లకు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు



**ఆదోని అర్బన్,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**

పట్టణంలో వినాయక నిమజ్జనం,మిలాదున్ నబీ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు కృషి చేసిన వన్‌టౌన్ సిఐ శ్రీరామ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం,మిలాదున్ నబీ పండుగల సందర్బంగా ఎలాంటి గొడవలు, అల్లర్లు జరుగకుండ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సిఐ శ్రీరామ్, పోలీస్ సిబ్బంది చేసిన కృషి మరువలేనిదన్నారు. అలాగే పట్టణంలో మట్కా,పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు కూడా అదుపు చేశారన్నారు.

# మహిళా పిఈటి టీచర్‌పై హెడ్మాస్టర్ దుర్భాషలు..!

**- కన్నీరు మున్నీరుగా విలపించిన పిఈటి మహిళా టీచర్**
**- హెడ్మాస్టర్ తీరుపై మండిపడ్డ టిడిపి నాయకులు**





**చిప్పగిరి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
సమాజంలో విద్యార్థులు విద్యాబుద్దులు నేర్పించి సమాజంలో గౌరవప్రదంగా మెలిగే ఉపాధ్యాయులు నోటి దురుసుతో రచ్చకెక్కి మహిళా పిఈటి టీచర్‌ను హెడ్మాస్టర్ దుర్భాషలాడిన సంఘటన మండల కేంద్రమైన చిప్పగిరిలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం చోటుచేసుకుంది. జడ్‌పిహెచ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లతీఫ్,జడ్‌పిహెచ్ స్కూల్‌లో పిఈటి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న జానకిని దుర్భాషలాడి మహిళ అని కూడా చూడకుండ అవమానపరచాడని మహిళా టీచర్ జానకి ప్రభాతవార్తతో ఆరోపించింది. మహిళా టీచర్ జానకి దుర్భాషలాడిన హెచ్ఎంతో మహిళా టీచర్ కుటుంబ సభ్యులు,టిడిపి నాయకులు మాట్లాడుతూ మహిళలను గౌరవించేది పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తూ వాగ్వివాదానికి దిగారు. నేను పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేస్తానంటే..నేను పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేస్తానంటూ ఇరువురు అందరి విద్యార్థులు, ఉపాధ్యాయులు,నాయకుల సమక్షంలో బహిరంగంగా గొడవకు దిగారు. దీంతో మండల టిడిపి నాయకులు ప్రధానోపాధ్యాయులుతో మాట్లాడుతూ గౌరవప్రదమైన భాద్యతాయుతంగా ఉండాల్సిన మీరు మహిళ అని చూడకుండ ఎటుపడితే అటు మాట్లాడడం ఏమిటన్నారు. తీరు మార్చుకోవాలని లేకపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. హెచ్ఎం మహిళా టీచర్‌ను దుర్భాషలాడాడా అని విద్యార్థులను అడుగగా విద్యార్థులంతా హెడ్మాస్టర్ మహిళా టీచర్ జానకి మేడంను నోటికి వచ్చినట్లు తిట్టాడని విద్యార్థులు తెలిపారు. చిప్పగిరి జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎంను తోటి ఉపాధ్యాయులు సర్ది చెప్పి తీసుకెళ్లారు. అనంతరం మహిళా టీచర్ జానకి మాట్లాడుతూ ఈరోజు నన్ను మాట్లాడాడు..ఇంకోరోజు ఇంకొకరిని ఇలాగే మాట్లాడుతాడు..ఇదేమిటని కన్నీరు మున్నీరుగా విలపించింది. ఎన్నోసార్లు అయ్యింది అందరినీ ఈ విధంగానే మాట్లాడుతాడు ఏమిటి హెడ్మాస్టర్ తీరు అని ఇలాగే కొనసాగితే సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొంది. అనంతరం కొందరు మండల ప్రజలు మాట్లాడుతూ కర్నూలు జిల్లా చిప్పగిరి ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు గొడవవలు,ఘర్షణలు ఉపాధ్యాయుల మధ్య చెలరేగుతున్నాయో జిల్లా విద్యాధికారులు దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించాలని బడ్జెట్‌లో ఎక్కువ నిధులు విద్యకు కేటాయించి బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుంటే కొందరు ఉపాధ్యాయుల పనితీరుతో విద్య కుంటుపడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. సంబంధిత శాఖ డిఈఓ తగు చర్యలు తీసుకుని మహిళా టీచర్‌పై హెచ్ఎం ఎందుకు దుర్భాషలాడాడో విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదకరంగా మారిన కోడుమూరు హంద్రీ బ్రిడ్జికి నిర్మాణాలు




**కోడుమూరు,సెప్టెంబర్ 18ప్రభాతవార్త:** ప్రమాదకరంగా మారిన కోడుమూరు హంద్రీ నదిపై నిర్మించిన బ్రిడ్జికి తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ బుధవారం బ్రిడ్జిపైనే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం మరమ్మత్తులు చేయని అధికారుల వైఖరిపై సిపిఐ కార్యకర్తలు పెద్దపెట్టు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిరసనుద్దేశించి కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ ఏడాదికి ఒక సారి కూడా తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. ఈ విషయంపై అనేక సార్లు స్థానిక ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయంలో పనిచేసే అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదన్నారు. అంతే గాక అక్కడున్న అధికారులు ఈ బ్రిడ్జి నిర్మాణాలు తమ శాఖ పరిధిలోకి రాదని, హంద్రీ బ్రిడ్జి నిర్మాణాలుపై ఎస్టేట్ హై శాఖ అధికారులు చేపటా ్టలని దాటవేస్తున్నారని వాపోయ్యారు. దీంతో ఎవ్వరికీ వారు పనుల మరమ్మత్తులపై నిర్లక్ష్యం చేయడం వల్ల బ్రిడ్జిపై అడుగడుగునా గుంతలు ఏర్పడడమే గాక పలు చోట్ల ఇనుప కడ్డీలు పైకి లేచిన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లకు,బ్రిడ్జిలకు,కాజ్‌వేలకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాని ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ఈ బ్రిడ్జికి ఇంత వరకు మర్మమత్తులు చేపట్టడం లేదన్నారు. మరమ్మత్తుల విషయంపై ఇంకా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బ్రిడ్జి కూలీపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మార్గం నుంచి ప్రతి రోజు వేలాదిగా వాహనరాక పోకలు జరుగుతున్నాయని, అంతే గాక ఇక్కడ నుంచి కర్ణాటకకు భారీ వాహనాలు బ్రిడ్జిపై వెళ్లడమే గాక హంద్రీ బ్రిడ్జి నుంచి రెండు రాష్ట్రాలకు వాహన రాకపోకలు జరుగుతున్నా ఇక్కడ తెలిత్తిన మైనర్ మర్మత్తులకు కూడా నోచుకోని పరిస్థితులు తెల్లత్తడం అధికారుల పనితీరు ఇక్కడ అద్దంపడుతోందన్నారు. ఇదే విధంగా ఇంకా జాప్యం వహిస్తే భారీ ప్రమాదాలు జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా యంత్రాం వెంటనే స్పందించక పోతే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగస్వామి,మాదవస్వామి,రాముడు,దస్తగిరి,వీరేష్,హమాలి సంఘం నాయకులు సుంకన్న,శివుడు,మద్దిలేటి,ఖాసీం,చిన్న భాష,తోటయ్య,రంగడు తదితరులు పాల్గొన్నారు.

# పగిడ్యాలలో రెండవరోజు స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో సైకిల్ ర్యాలీ



**పగిడ్యాల, సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
స్వచ్ఛతహి సేవాకార్యక్రమంలో భాగంగా పగిడ్యాల మండలంలో రెండవరోజు బుధవారం ఆయా గ్రామపంచాయతీలయందు విద్యార్థులచేత సైకిల్ ర్యాలీ , గ్రామ పురవీదులలో దోమల నివారణకు స్ప్రెయింగ్ నిల్వఉన్ననీటిని వెలుపలకు పంపడం బ్లీచింగ్‌పౌడర్ చల్లించి పారిశుధ్యకార్మికులకుప్రథమ చికిత్స శిక్షణవంటి కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో మండల విస్తరణాధికారిబిఎల్ నాగేంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.గ్రామప్రత్యేక అధికారి మురళీమోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స.మధుసూధనరావు, గ్రామనాయకులు, సచివాలయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సంకిరేణిపల్లె గ్రామ పంచాయతీప్రత్యేక అధికారి శ్రీమతి శేషమ్మ, లక్ష్మాపురం బి.వెంకటేశ్వర్లు, ప్రాతకోట శివకుమార్, నెహ్రూనగర్ పి.సుభాన్, ఎం.గణపురం బి.మద్దిలేటి, పి.ముచ్చుమర్రి బి.శ్రీనివాసులు,కె.ముచ్చుమర్రి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆర్ సధ్య అధ్వర్యంలో స్వచ్ఛతహిసేవాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామనాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తుగ్గలిలో సిసిరోడ్ల నిర్మాణానికి శ్రీకారం



**తుగ్గలి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన తుగ్గలిలో సిసిరోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సీతారాముల దేవాలయం వద్ద నుండి మెయిన్ రోడ్డు వరకు సుమారు 160మీటర్లు సిసిరోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల ఎన్ఆర్ఈజిఎస్,5 గ్రామ పంచాయతీ నిధులతో సిసిరోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,మెయిన్ రోడ్డుకు రూ.5లక్షలు మండల గ్రాండ్‌తో సైడ్ కాలువలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ పనులు టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర సమక్షంలో చేపట్టడం జరుగుతుందని పంచాయతీ రాజ్ ఏఈ తెలిపారు. సిసిరోడ్డు నిర్మాణపు పనులను తుగ్గలి నాగేంద్ర,గ్రామ సర్పంచ్ రవిలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు చొరవతో సిసిరోడ్ల నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామాంజనేయులు,టిడిపి మైనార్టీ నాయకులు అల్లాబకాష్,హయత్‌భాష,ఆకుల శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ పుల్లన్నతో పాటు మరింతమంది పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో మెరిసిన గాయత్రి...

**- ఉచిత మెడికల్ సీట్‌ను సాధించిన విద్యార్థిని**
**- అభినందించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు**



**కౌతాళం, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బి.డి.రంగన్న, అనంతలక్ష్మి దంపతుల కుమార్తె గాయత్రి అనే విద్యార్థిని నీట్ ఫలితాల్లో మెరిశారు. 720కు 562 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ 5094, ఆల్ ఇండియా ర్యాంక్ 121690 సాధించింది. ఆమెకు అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించింది. గాయత్రీ ఎంబీబీఎస్ సీటు సాధించడం మండలానికి గర్వకారణమని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని గాయత్రి మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను చదువులో రాణిస్తున్నట్లు చెప్పారు. డాక్టర్‌ను అయ్యి పేదలకు ఉచితంగా సేవలందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు అనతలక్ష్మి, బి.డి.రంగన్న మాట్లాడుతూ తమ కుమార్తె చదువులో చురుగ్గా ఉంటుందని, నీట్‌లో మంచి ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందన్నారు. నీట్‌లో మంచి ర్యాంకు సాధించడం పట్ల అన్నివర్గాల ప్రజలు తమ కుమార్తెను అభినందిస్తుండడం సంతోషంగా ఉందని చెప్పారు.

# దళిత గోవిందమ్మ దాడి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి

**:- జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి భాదిత కుటుంబానికి భరోసా కల్పించాలి**
**:- అసలైన నింధితులను తక్షణమే అరెస్టు చేయాలి**



**పెద్దకడుబూరు,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో సభ్యసమాజం తలదించుకునేలా దళిత మహిళ గోవిందమ్మపై దాడి కేసులో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నింధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్నలు డిమాండ్ చేశారు. బుధవారం దాడిలో గాయపడి ఎమ్మిగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవిందమ్మను పరామర్శించి అనంతరం కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి దాడికి గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ దళిత యువకుడు బిసి చాకలి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడనే నెపంతో ఏ తప్పు చేయని యువకుడి తల్లి గోవిందమ్మపై విచక్షణరహితంగా దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దళిత యువకుడు తప్పు చేసి ఉంటే చట్టానికి అప్పజెప్పాలి కానీ ఇలా చట్టాన్ని చేతిలోకి తీసుకుని ఘోరంగా దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. దాడి ఘటనలో వందలాది మంది పాల్గొంటే కేవలం చాకలి కులస్తులు 10మందిని మాత్రమే అరెస్టు చేసి పోలీసులు చేతులు దులుపుకోవడం భావ్యం కాదని దాడి వెనుక ఉన్న అసలైన నింధితులను పట్టుకుని అరెస్టు చేయాలని అప్పుడే గోవిందమ్మకు న్యాయం జరుగుతుందన్నారు. దాడి జరిగి వారంరోజులైనా జిల్లా కలెక్టర్,ఎస్పి గ్రామాన్ని సందర్శించకపోవడం భాదాకరమని ఇప్పటికైనా తక్షణమే వారు గ్రామాన్ని సందర్శించి భాదిత కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్,డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# పాస్టర్లపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఆలూరు తాలుక యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంబాబు**

**ఆలూరు,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
పాస్టర్లపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆలూరు తాలుక యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంబాబు,అధ్యక్షులు సాయిపోగు మారెన్నలు కోరారు. బుధవారం ఆలూరు పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో ఆలూరు తాలుక యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశాన్ని గౌరవ అధ్యక్షులు ఆనంద్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం,ఇళ్ల స్థలాలు ఇచ్చి హౌసింగ్ స్కీం ద్వారా ఇళ్లు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలుక ఉపాధ్యక్షులు బెనోహర్,సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి యేసన్న,సభ్యులు రాజేష్,అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలి

**దేవనకొండ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
రాష్ట్రంలో జీఓ నం.117ను రద్దు చేసి పాఠశాలల విలీన ప్రక్రియను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో హైస్కూల్ నందు సభ్యత్వం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలల విలీనాన్ని చేపట్టిందన్నారు. జీఓ నం.1117ను తీసుకొచ్చి జిల్లాలో అనేకంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 3,4,5 తరగతులు ఉన్నత పాఠశాలలో విలీనం చేసి 1,2 తరగతులు సమీపంలోని అంగన్‌వాడి కేంద్రంలో విలీనం చేయడం ద్వారా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం,వర్షాకాలంలో వాగులు,వంకలు ఉప్పొంగి పొర్లినప్పుడు విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉండడం జరుగుతుందన్నారు. ఉన్నత పాఠశాల దూర ప్రాంతాల్లో ఉండడంతో వ్యయప్రయాసాలతో ఆ ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ జీఓ నం.117ను రెడ్‌బుక్‌లో చేర్చుకున్నారని తక్షణమే రద్దు చేయాలని వారు అన్నారు. అలాగే తక్షణమే డిఎస్‌సి ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,నాయకులు ఉమేష్,లాలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని నిలుపుదల చేసిన అధికారులు



**నందికొట్కూరు,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** పట్టణంలో 25 ఏళ్ళ అబ్బాయితో 15 ఏళ్ళ అమ్మాయితో వివాహం చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఈ విషయం తెలిసిన ఐ.సి.డి.యస్. అధికారులు,పోలీసులు వారి ఇళ్ళ వద్దకు వెళ్ళి మైనర్ బాలికకు పెళ్ళి చేయడం నేరమని ఇరుకుటుంబాల వారికి అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్ళి నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులతో మాట్లాడుతు బాల్య వివాహాక నిరోధక చట్టం ప్రకారం 18 ఏళ్ళు నిండని అమ్మాయిని పెళ్ళి చేసుకున్న యువకుడుకి రెండు ఏళ్ళు జైలుశిక్ష లేదా ఒక లక్ష రూపాయలు జరిమాన లేదా రెండు కలిపి కాని పడవచ్చని అధికారులు తెలిపారు. అంతే కాక బాల్య వివాహం వలన కలిగే దుష్పరిణామాలను తెలుపుతు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం అధికారులు ఇరువురి నుండి బాల్య వివాహం నిలుపుదల చేస్తున్నామని అంగీకార పత్రం రాయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, ఎస్సై సురేష్‌బాబు, మహిళా పోలీసు, న్యాయవాది జాకీర్, అబ్బాయి, అమ్మాయి తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**ఆదోని,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**



ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సౌజన్యంతో కళాశాలలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం తమవంతు భాద్యతగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీమోహన్,ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్ విక్లిఫ్ వెంకటరామిరెడ్డి,ఉమాదేవి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**:- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది**



**ఆలూరు,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
రాష్ట్రంలో రోజురోజుకు దళితులపై పెట్రేగిపోతున్న దాడులను అరికట్టాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది అన్నారు. బుధవారం ఆలూరులో మాలమహానాడు నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళిత మహిళను గ్రామంలో ఊరేగించి చెట్టుకు కట్టేసి కొట్టడం అతి దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు గడిచినా రాష్ట్రంలో పదుల సంఖ్యలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా దళితులపై హత్యలు,దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ దళితులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు లింగంపల్లి మల్లికార్జున,నరసప్ప,చిన్నహోతూరు భరత్,వీరేష్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# సైబర్‌క్రైమ్,హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ సేఫ్టీపై అవగాహన సదస్సు

**నంద్యాల,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** పట్టణంలోని రామకృష్ణ పి.జి.కళాశాలలో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బుధవారం సైబర్‌క్రైమ్, హ్యూన్ ట్రాఫికింగ్,ఉమెన్ సేఫ్టీపై నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటి విభాగం సిబ్బంది, 2 టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్నా నేపథ్యంలో ఇద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల మరియు హ్యూమన్ ట్రాఫికింగ్, మహిళలపై మరియు చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై ఉదాహారణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా సామాజిక మాధ్యమాలలో లింక్‌లను పంపి ఇనెవ్వెస్ట్మె చేయాలని నమ్మించడం, ఆన్‌లైన్లో జాబ్స్ ద్వారా వర్క్‌ఫ్రంహోమ్ అంటూ ఎక్కువ డబ్బులు సంపాధించవచ్చు అంటు వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని కావున మీరు జాగ్రతత్త ఉండి మీ చుట్టుప్రక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని తెలిపారు. తెలియని వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కాని ఓటిపి కానీ సిసివి నంబర్స్ గాని ఫాస్వర్డు గానీ తెలియజేయకూడదని కొన్ని సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పిజి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బావిలో పారిశుద్ధ్య పనులు చేపట్టండి..!



**మద్దికెర,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మద్దికెరలోని బోగప్ప బావిలో పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు వాపోయారు. ఈ సందర్భంగా కాలనీవాసి సుగులప్పా మాట్లాడుతూ ఏడాది గర్జన బావిలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని ఈ నీరు తాగడం వల్ల కాలనీవాసులు అనారోగ్య కారణాలతో వైద్య చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని బావిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుంకన్న,మల్లీ, చాంద్‌భాషా,నబీ,మునిస్వామి తదితరులున్నారు.

# మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు

**పాములపాడు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** మండలంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థుల మధ్య ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా ఎంపిక పోటీలు ఈనెల 20, 21 తేదిల్లో జరుగుతాయని మండల కో ఆర్డినేటర్ కె రాజశేఖర్ బుధవారం తెలిపారు. పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 9.30 గంటల నుంచి ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. అసక్తిగల క్రీడాకారులు మీ వ్యాయామ ఉపాధ్యాయులతో స్థానిక పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణం చేరుకోవాల్సిందిగా కోరారు. క్రీడాకారుల పేర్లు ఎంట్రి ఫారంతో పాటు ఎండిఎం ఫాం వ్రాసి ప్రధానోపాధ్యాయుల సంకతంతో నిర్వాహకులకు అందజేయాలి. 14 సంవత్సరాల లోపు మరియు 17 సంవత్సరాలలోపు బాల బాలికల విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, యోగా, అథెటిక్స్ మరియు చెస్ క్రీడల్లో ఈ పోటీలు జరుపబడును.

# వరద బాధితులకు అండగా ఉంటాం

**:- తెదేపా రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి ముద్దనగేరి నారాయణరెడ్డి**



**ఆలూరు,సెప్టెంబరు 18,ప్రభాతవార్త**
విజయవాడ వరద బాధితులకు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి ముద్దనగేరి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి విజయవాడ వరద బాధితుల కోసం రూ.1లక్ష చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందచేశారు.

# కార్తికేయునికి ప్రత్యేక పూజలు



**మద్దికెర,సెప్టెంబరు 18,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన మద్దికెరలో కోరిన కోరికలు తీర్చే దేవుడు,ఆరోగ్య ప్రధాత,కొలిచే వారికి కొంగుబంగారం,సంతాన వరుదుడైన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం నందు పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం,అర్చన,మహామంగళారతి,నిజరూప దర్శనం తదితర విశేష పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొని స్వామి వారికి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

# సిపిఐ నాయకుడు మృతి పార్టీకి తీరనిలోటు

**:- రైతు సంఘం నాయకులు భూపేష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**ఆలూరు,సెప్టెంబరు 18,ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సోదరుడు చిన్న రామకృష్ణ(60) మృతి పార్టీకి తీరనిలోటు అని రైతు సంఘం నాయకులు భూపేష్,అజయ్‌బాబు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామ్‌నాథ్‌యాదవ్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు చిన్న రామకృష్ణ అనారోగ్యంతో మృతిచెందడంతో నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు తెదేపా నాయకులు సుబ్బారెడ్డి,వెంకటేష్,ప్రసాద్, కురువ హనుమప్ప,రంగస్వామి తదితరులు వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు.

# బ్లాక్‌లో ఉంచిన సర్వే నెంబరులపై అక్రమ రిజిస్ట్రేషన్లు...?

: ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు తుంగలో తొక్కుతున్న అధికారులు
: ల్యాండ్ కన్వర్షన్, మున్సిపాలిటి అనుమతులు లేకపోయిన అక్రమ లేవుట్లతో ఎదేచ్ఛగా రిజిస్ట్రేషన్ల కొనసాగింపు
: కర్నూలు అర్బన్ డౌలప్‌మెంట్ అథారిటి అధికారుల నిబందనలు ఉల్లకేనా
: మూడు రోజుల క్రితం ఆత్మకూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొనసాగిన అక్రమ రిజిస్ట్రేషన్ దందా



**ఆత్మకూరు, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమ లేవుట్లపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. అయితే నిబందనలకు విరుద్దంగా వెలసిన అక్రమ లేవుట్లపై రాష్ట్ర వ్యాప్తంగా సంబందించిన శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ నిబందనలు తుంగలో తోక్కేసి ఎద్దెచ్చగా అక్రమ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఆత్మకూరు మున్సిపాలిటి పరిధిలో దాదాపు కొన్ని సర్వే నెంబరులు అనుమతులు లేకుండా అక్రమ లేవుట్లు వెలసడంతో కర్నూలు, అర్బన్ డౌలప్‌మెంట్ అధికారులు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ మున్సిపాలిటి అధికారులు కొన్ని అక్రమ లేవుట్లను గుర్తించారు. ఈ సర్వే నెంబరులను ఇది వరకే మున్సిపల్ అధికారులు బ్లాక్ లిస్టులో ఉంచిన్నట్లు మరో సమాచారం. ఆత్మకూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ బ్లాక్ లిస్టులో ఉంచిన సర్వే నెంబరులను గత నాలుగు రోజుల క్రితం అక్రమ రిజిస్ట్రేషన్ల దందా కొనసాగిందని మరో సమాచారం. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి వ్యాపారులతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం ముసుగులో లక్షల రూపాయాలు సంపాదించుకుంటూ ప్రభుత్వ నిబందనలను గాలికి వదిలి వేసిన అధికార యంత్రాంగం అక్రమ రిజిస్ట్రేషన్‌లను నిలపి వేస్తుందా లేక వ్యాపారుల దగ్గర చేతివాట ప్రదర్శిస్తుందా అనే విషయాని తెలుసుకునే వరకు వేచి చూద్దాం.

**హైకోర్టు ఉత్తర్వులు ఉండడంతోనే రిజిస్ట్రేషన్‌లు కొనసాగిస్తున్నాము...**

ఆత్మకూరు సబ్ రిజిస్ట్రర్ అధికారి.. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ లేవుట్లను గుర్తించి ల్యాండ్ కన్వర్షన్ లేకుండా అక్రమంగా ప్లాట్లు విక్రయాలు జరుపుతున్న విషయాని కర్నూలు అర్బన్ డౌలప్‌మెంట్ ఆథారిటి అధికారులు ఇది వరకే కొని సర్వే నెంబరులను బ్లాక్ లిస్టులో ఉంచామని చెప్పిన విషయం అందరికి విదితమే. ఇదే తరహాలోనే ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో కొన్ని అక్రమ లేవుట్ వెంచర్లను పురపాలక సంఘం అధికారులను గుర్తించి ఈ సర్వేనెంబరులను బ్లాక్ లిస్టులో ఉంచాలని ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్‌లు చేయరాదని తెలపడం జరిగింది. ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ అధికారులకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో అక్రమంగా వెలసిన లేవుట్లలో బ్లాక్ లిస్టులో ఉన్న సర్వే నెంబరులను రిజిస్ట్రేషన్‌లు కొనసాగించే విదంగా ముందుకు వెళ్తూన్నామని ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రర్ అధికారి ప్రభాతవార్తతో తెలిపారు.

# రోడ్డుప్రమాదంలో.. 7గురికి గాయాలు

- మదార్‌పురం గ్రామ సమీపంలోని జాతీయరహదారిపై అదుపుతప్పి కారుబోల్తా...
- క్షతగాత్రులు డోన్ పట్టణం తారకరామానగర్‌కు చెందిన ఒకే కుటుంబం వారు...
- చిన్నారులకు తీవ్రగాయాలు.. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు...





**వెల్దుర్తి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**

వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ జాతీయరహదారిపై మదార్‌పురం గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డోన్ పట్టణం తారకరామానగర్‌లో నివసముం టున్న ఒకే కుటుంబానికి చెందిన 7గురు తీవ్రరక్తగాయాల పాలయ్యారు. వీరు తమ ఇంటి దైవమైన క్రిష్ణగిరి మండలం పుట్లూరు మారెమ్మ అమ్మవారి జాతరకు వెళ్లి ప్రార్థనలు చేసుకున్నాక తమ ఏపి39బిడి6818 అనే ఇన్నోవా కారులో అందరు కలిసి స్వస్థలమైన డోన్‌కు బయలు దేరారు. వెల్దుర్తి దాటాక మదార్‌పురం గ్రామ సమీపంలోని ప్లైఓవర్ బ్రిడ్జి దాటాక వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదవశాత్తు బోల్తాపడింది. అదే సమయంలో ఆ కారు టైర్ పగలడంతో పల్టీలు కొడుతూ సర్వీస్‌రోడ్డు వైపుకు పడింది. ఆ తరుణంలోనే ముందుగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ద్విచక్రవాహనం నడుపుతున్న పెస్టిసైడ్ కంపెనీ ఉద్యోగులు ప్రవీణ్, శంకర్‌లకు గాయాలు అయినట్లు సమాచారం. ఆ కారులో ప్రయాణిస్తున్న డోన్ పట్టణ వాసులు ఎం. రాఘవేంద్ర, వెంకటేశ్వరమ్మ, పరమేష్, పార్వతమ్మ, మౌనిక, చిన్నారులు మోక్షిత్‌కు తలకు, చెవి బాగంలో తీవ్రరక్త గాయాలు అయ్యాయి. చిన్నారి, జ్యోతిశ్రీకి సైతం రక్తగా యాలు అయ్యాయి. ఇక వృద్దులు రామలింగంకు రక్తగా యాలు కాగా వెంకటే శ్వరమ్మ కుడి చేయికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈప్రమాద సంఘటన గ్రామస మీపంలో జరగడంతో గ్రామ స్తులు పరమేష్, మహింద్ర, తదిత రులు హుటాహుటీన ప్రమాద స్థలానికి చేరుకొని హైవే అంబు లెన్స్‌లో క్షతగాత్రులను వైద్య సేవలు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. వీరిని వెల్దుర్తి సిహెచ్‌సిలో ప్రథమచికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డుప్రమాదంపై వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పీఠాధిపతికి ఘనంగా సీమోల్లంఘన కార్యక్రమం



**మంత్రాలయం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులకు అశేష భక్తులమధ్య బుధవారం సీమోల్లంఘన కార్యక్రమం నిర్వహించారు. పీఠాధిపతి ఛాతుర్మాస్యదీక్ష విరమణ సందర్భంగా పీఠాధిపతికి భారీగా ఊరేగింపు నిర్వహించి శ్రీ కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం నుండి శ్రీమఠం వరకు భారీగా ర్యాలీ చేశారు. అంతకుమందు శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.21 లక్షల విరాళం



:-స్వయంగా అందజేసిన ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** వరద బాధితుల సహాయార్ధం మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి చేతులమీదుగా రూ. 21.80 లక్షలచెక్కును మముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి బుధవారం అందజేశారు. గతకొద్ది రోజులక్రితం కురిసిన భారీ వర్షాలకు విజయవాడ నగరం వరదలతో తీవ్రంగా నష్టపోయింది. అందులో భాగంగా ప్రజలను ఆదుకునే నిమిత్తం ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తిచేయాలని సిఎంను కోరారు. నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలకు నిధులు కేటాయించాలన్నారు. రోడ్ల మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మంత్రాలయం నియోజకవర్గంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు



**నంద్యాల టెక్కె, 18 సెప్టెంబరు, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు నంద్యాల జిల్లా వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు, న్యాయవాది ప్రతాపరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా జగన్మోహన రెడ్డి నంద్యాల రాజకీయ స్థితిగతులను అడిగి తెలుసుకుని కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉండాలని న్యాయపరంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా అండగా నిలవాలని ప్రతాపరెడ్డికి సూచించారు. జిల్లా నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని న్యాయపరంగా ఎలాంటి ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా పోరాడుతానని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి తెలిపినట్లు ప్రతాపరెడ్డి తెలిపారు.

## వరద బాధితులకు అండగా..హొళగుంద మండల తెదేపా నాయకులు..!

- సిఎం చంద్రబాబుకు రూ.5లక్షల చెక్కును అందచేసిన తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య,యువ నాయకులు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి



**హొళగుంద, సెప్టెంబరు 18, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితులకు అండగా.. మేమున్నామంటూ హొళగుంద మండల వరద బాధితుల సహాయ సమైఖ్య కమిటీ బృందం నాయకులు రూ. 5లక్షల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందచేశారు. మంగళవారం తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య, యువ నాయకులు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన మండల కన్వినర్ అశోక్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శ్రీరంగ, తెదేపా యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి, మైనార్టీ నాయకులు ఖాదర్ భాషా, సుభాన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున తదితరులు విజయవాడలో సిఎం చంద్రబాబుకు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో అధిక వర్షాల కారణంగా వరదల్లో చిక్కుకున్న బాధితుల కోసం ఆలూరు నియోజకవర్గ తెదేపా నాయకులు చిన్నహ్యాట శేషగిరి సహాయానికై తమకు ఆలోచనని ఆచరణగా హొళగుందలోని గ్రామ పెద్దలు, యువతను కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి చేయిచేయి కలిపి చేయూతను కల్పించి దృఢసంకల్పంతో విజయవాడ వరద బాధితుల కోసం గత వారంరోజుల నుండి హొళగుంద మండలంలో వాడవాడల సాగిన విరాళాల సేకరణతో ఆదర్శంగా వివిధ గ్రామాల దాతలు సైతం సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. విజయవాడ వరద బాధితుల కోసం సేకరించిన నగదు, బియ్యం, విరాళాలు రూ. 4లక్షలు సేకరణ కాగా ఉద్యమ సాయుధాలుగా ఆలూరు నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి రూ. 50వేలు, తెదేపా యువ నాయకులు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి రూ. 50వేలు విరాళాన్ని అందించారు. విజయవాడ వరద బాధితుల కోసం సేకరించిన మొత్తం నగదును మంగళవారం రోజు అమరావతి సెక్రటరియేట్‌లో సిఎంఓ క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబుకు చెక్కును అందచేశారు. రాష్ట్ర విపత్తులో మానవీయ సంకల్పంతో విరాళాలు అందించిన దాతల సేవాసహృదయాన్ని మరియు విరాళాల సేకరణ బృందం సమైఖ్య కార్యచరణను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. విజయవాడ వరద బాధితుల కోసం తమవంతుగా తమకు తోచిన సహాయాన్ని అందించిన హొళగుంద మండల ప్రజలు మరియు సమైఖ్య పిలుపుకు సాయుధులై కలిగి విరాళాలు సేకరించిన బృందానికి హొళగుంద మండల వరద బాధితుల సహాయ సమైఖ్య బృందం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెదేపా నాయకులు మాట్లాడుతూ హొళగుంద వయా హెబ్బటం, ఢణాపురం రోడ్డుతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చేరుకునే రోడ్లతో పాటు గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు సంబంధించి నూతన రోడ్లు ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబును కోరారు. అలాగే ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ మాట్లాడుతూ హొళగుంద మండలంలో నెలకొన్న విద్యా రంగ సమస్యలు, ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించాలని, కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన 49కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హొళగుంద మండలానికి మరో అదనపు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఏర్పాటు చేయాలని, మండల వ్యాప్తంగా మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కొరత తీర్చాలని సిఎంకు వినతిపత్రం అందచేశారు. జనసేన మండల కన్వినర్ అశోక్ మాట్లాడుతూ హొళగుంద మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల కాన్పులకు సంబంధించి, స్కానింగ్‌లకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. తెదేపా నాయకులు బోయ దిడ్డి తిక్కస్వామి మాట్లాడుతూ వాల్మీకుల చిరకాల కోరిక అయిన ఎస్‌టి రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఖాదర్‌భాషా, సుభాన్‌లు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన ముస్లిం మైనార్టీ వ్యతిరేక వక్ఫ్‌బోర్డు అమైండ్‌మెంట్2024 సవరణ చట్టాన్ని వ్యతిరేకించి రద్దు చేయాలని కోరారు. బుడగ జంగం నాయకులు లక్ష్మన్న మాట్లాడుతూ బుడగ జంగాల కులస్తులకు ఎస్‌సి రిజర్వేషన్ కల్పించాలని సిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు తదితరులున్నారు.

## ట్రాఫిక్ సమస్య రానివొద్దు....

- వ్యాపారస్థులకు కౌన్సెలింగ్ ఇచ్చిన డీయస్పీ





**ఆదోనిటౌన్, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** పట్టణంలోని కూడళ్లల్లో వ్యాపారాలు చేసుకునే వారు ట్రాఫిక్ సమస్యను రానివొద్దని డీయస్పీ సోమన్న సూచించారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఆదోని పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా డీయస్పీ స్వయంగా శ్రీనివాసభవన్, ఎంఎం రోడ్డు, ముఖ్యమైన కూడళ్లకు వచ్చి ట్రాఫిక్‌ను గమనించారు. అక్కడి వ్యాపారస్థులతో మాట్లాడారు. ఎవరూ కూడా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని, మీ వస్తువులన్నీ కూడా రోడ్డు మీద ఉండరాదని కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వరద బాధితుల సహాయార్థం రూ.1లక్ష16వేల చెక్కు సిఎంకు అందజేత

**దేవనకొండ, సెప్టెంబరు 18, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం దేవనకొండ మండల టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఉచ్చీరప్ప ఆద్వర్యంలో సేకరించిన రూ. 1లక్ష16వేల చెక్కును సిఎంకు అందచేశారు. విజయవాడ వరద బాధితులకు తమవంతు అండగా నిలిచేందుకు దేవనకొండ, పి కోటకొండ, పల్లెదొడ్డి, బి సెంటర్, నల్లచెలిమిల, బైరవాణికుంట, గద్దెరాళ్ల, కె వెంకటాపురం, కుంకనూరు, పొట్లపాడు, కొత్తపేట గ్రామాల నాయకులు మానవతా దృక్పథంతో విజయవాడ వరద బాధితుల సహృదయంతో దాతృత్వం సహకరించిన 11గ్రామాల వారికి టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప ఆద్వర్యంలో వరద బాధితుల కోసం విరాళాలు సేకరించిన రూ. 1లక్ష16వేలను చెక్కు రూపంలో విజయవాడలో సిఎం చంద్రబాబునాయుడుకి టిడిపి నాయకులు పి కోటకొండ మల్లెపల్లె రంగడు, రాజశేఖర్‌గౌడ్, వెల్డింగ్ దస్తగిరి, బంకు శేఖన్న, శ్రీనివాసులు, రమేష్‌లు అందించారు.



## సీఎం సహాయ నిధికి చెక్కు అందజేత....

- మంత్రి నారా లోకేష్‌కు చెక్కు అందించిన టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి



**కౌతాళం, సెప్టెంబర్18, ప్రభాతవార్త;** గత పది రోజుల క్రితం విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు విజయవాడ ప్రజలు వరదలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నో కుటుంబాలు నిర్వాసితులై రోడ్డుపైకి వచ్చి ఆపన్నహస్తం కోసం ఎదురుచూశారు. సినీ ప్రముఖులు, వ్యాఆరవేత్తలు, రైతన్నలు తదితరులు తమవంతుగా సాయం అందించారు. ఇందులో భాగంగా మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం నుంచి ప్రజలు విరాళాల రూపంలో రూ. 12 లక్షలను పోగు చేశారు. ఈ మొత్తాన్ని సీఎంరిలీఫ ఫండ్‌కు బుధవారం విజయవాడలో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిలు అందించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రాలయం ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టాభి, హాల్వి సిద్ధప్ప, లక్కె గోవిందు, చూడి శివమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బనగానపల్లె, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందివర్గం గ్రామానికి చెందిన సూరబోయిన నాగసుబ్బరాయుడు అనే వ్యక్తి మద్యం అమ్ముతుండగా అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు సుబ్బరాయుడు మద్యం అమ్ముతున్నట్లు సమాచారం మేరకు దాడిచేసి అతని వద్ద నుండి 15 క్వార్టర్స్ బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీశైలంలో... సున్నం మధులత మృతి పై... భర్త రిమాండ్ కు తరలింపు

: రెండు కుటుంబాల మధ్య జరిగిన మునస్పర్థల వల్లే మృతికి కారణం
: ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి

**ఆత్మకూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మూడు సంవత్సరాలుగా ప్రేమించి పెద్దలను కాదని పెళ్లి చేసుకున్నాడు చివరకు రెండు కుటుంబాల మధ్య జరిగిన మనస్పర్థలతో శ్రీశైలంలో నివాసముంటున్న సున్నం మధులత అనే వివాహిత ఈనెల 10 తేదీన భర్త బైసాని కార్తీక్ మధులతను దురుసుగా మాట్లాడి భార్యను వేధించి నా జీవితం నీవల్లనే సర్వనాశనం అయ్యింది అని చెప్పి నువ్వు గడ్డి మందు తాగి చనిపో అని చెప్పడంతో మధులత గడ్డి మందు తాగి కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకుంటూ కోలుకోలేక మృతి చెందడంతో నందికుంట శివ అనే వ్యక్తి శ్రీశైలంలో ఫిర్యాదు చేయడంతో వెంటనే బైసాని కార్తీక్ పై కేసు నమోదు చేసి విచారణ చేసినట్లు బుధవారం పట్టణంలోని ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో కార్తీక్ ను రిమాండ్ కు తరలించినట్లు మీడియా ముందు వివరాలు వెల్లడించారు శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ ప్రసాదరావు పరార్ లో ఉన్న ముద్దాయి కార్తీక్ ను శ్రీశైలం ఆర్టీసీ బస్టాండ్ లో అరెస్టు చేసి ఆత్మకూరు కోర్టుకు రిమాండ్ చేయడం జరిగిందని తెలియజేశారు



# ఘనంగా కోట్ల జన్మదిన వేడుకలు



**ప్యాపిలి సెప్టెంబరు18 ప్రభాతవార్త:** డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ప్యాపిలిలోని దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహం వద్ద కేక్‌ను కట్ చేశారు. కోట్ల జన్మదిన వేడుకలలో భాగంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు తాహసిల్దార్ భారతి, డాక్టరు వాణిశ్రీ, ఎమ్పీటిసి గౌసియాబేగం, ఖాజాపీరా పండ్లు, బ్రేడ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, అదే విధంగా ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని తెలిపారు. నిజాయితీ రాజకీయాలను చేస్తున్న కోట్లను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాసుపత్రిలో కోట్ల జన్మదిన వేడుకలలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ ఎమ్పీపి టి. శ్రీనివాసులు, ఖాజాపీరా, రాజా నారాయణమూర్తి, ఎమ్పీటిసి గౌసియాబేగం, లక్ష్మినారాయణ యాదవ్, గోల్ల రామ్మోహన్, చల్లా వీర, ఎస్‌కె. వలి, ప్రతాప్‌రెడ్డి, అక్బర్, మధు తదతరులు పాల్గోన్నారు.

